## డిసెంబరులో పట్టాలపైకి వందేభారత్ స్లీపర్ రైలు



ఢిల్లీ: భారతీయ రైల్వేలు ప్రవేశపెట్టిన వందేభారత్ రైళ్లకు ప్రయాణికుల నుంచి అమితమైన ఆదరణ లభిస్తోంది. ఈ నేపథ్యంలో రైల్వేశాఖ కొత్తగా వందే భారత్ స్లీపర్ రైలును ప్రయాణికులకు అందుబాటులోకి తీసుకొస్తోంది. ఈ మొదటి వందే భారత్ స్లీపర్ రైలు ఈ ఏడాది డిసెంబర్ నాటికి అందుబాటులోకి రానుంది. 2019లో వందేభారత్ చైర్-కార్ రైలును ప్రారంభించారు. ఇప్పుడు వస్తున్న వందేభారత్ స్లీపర్ రైలు ఈ సిరీస్‌లో మూడవ ఎడిషన్. మొదటి వందే భారత్ స్లీపర్ రైలు గుజరాత్‌లో నడపాలని రైల్వే అధికారులు భావిస్తున్నారు. అధికారికంగా ఇంకా దీనిపై స్పష్టత రాలేదు. ఈ రైలును రెండు నెలల పాటు పరీక్షించనున్నారు. వందే భారత్ తొలి స్లీపర్ రైలు బెంగళూరులోని భారత్ ఎర్త్ మూవర్స్ లిమిటెడ్ (బీఇఎంఎల్) ప్లాంట్ నుండి సెప్టెంబర్ 2బ్బారావు మీడియాకు తెలిపారు. దీని తర్వాత రైలు ట్రయల్ రన్ జరగనుంది. వా0 నాటికల్లా బయలుదేరుతుందని ఇంటెగ్రల్ కోచ్ ఫ్యాక్టరీ (ఐసీఎఫ్) చెన్నై జనరల్ మేనేజర్ యూ సుయువ్య రైల్వే జోన్‌లో హైస్పీడ్ రైలు ట్రయల్‌ను నిర్వహించనున్నారు. స్లీపర్ వందేభారత్‌లో స్టెయిన్‌లెస్ స్టీల్ కార్ బాడీ, ప్రయాణీకులకు మెరుగైన రక్షణ సదుపాయాలు, జీఎఫ్ఆర్‌పీ ఇంటీరియర్ ప్యానెల్‌లు, ఏరోడైనమిక్ డిజైన్, మాడ్యులర్ ప్యాంట్రీ, ఫైర్ సేఫ్టీ కంప్లైయెన్స్, డిసేబుల్డ్ ప్యాసింజర్‌ల సౌకర్యాలు, ఆటోమేటిక్ డోర్లు, సెన్సార్ ఆధారిత ఇంటర్‌కమ్యూనికేషన్, ఫైర్ బారియర్ డోర్లు ఉన్నాయి. యూఎస్‌బీ ఛార్జింగ్‌తో కూడిన ఎర్గోనామిక్ టాయిలెట్ సిస్టమ్, ఇంటిగ్రేటెడ్ రీడింగ్ లైట్ కూడా దీనిలో ఉండనున్నాయి.

## 156 ఔషధాలపై కేంద్రం నిషేధం




న్యూఢిల్లీ: రోగుల ఆరోగ్యానికి హాని కలిగంచే 156 రకాల ఔషధాలను కేంద్ర ప్రభుత్వం నిషేధించింది. జ్వరం, జలుబు, అలర్జీ, దురద, నొప్పికి ఉపయోగించే 156 ఫిక్స్‌డ్ డోస్ కాంబినేషనల్‌ను నిషేధిస్తున్నట్లు ఆదేశాలు జారీ చేసింది. ఈ మందుల ఉత్పత్తి, నిల్వ అమ్మకాలను తక్షణమే నిలిపివేయాలని కేంద్ర ఆరోగ్యమంత్రిత్వశాఖ వెల్లడించింది. ఈ మందులు మనుషులకు ప్రమాదకరమని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ మందులకు సురక్షితమైన ప్రత్యామ్నాయాలు ఉన్నాయని తెలిపింది. ఈ 156 ఎఫ్‌డీసీ మెడిసిన్స్ తయారీని, అమ్మకాన్ని, డిస్ట్రిబ్యూషన్‌ను నిషేధిస్తూ గెజిట్ నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. డ్రగ్ టెక్నికల్ అడ్వైజరీ బోర్డ్ (డీటీఏబీ), నిపుణుల కమిటీ సిఫార్సుతో ఈ నిర్ణయం తీసుకున్నామని పేర్కొంది. ఆగస్ట్ 12న కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ జారీ చేసిన గెజిట్ నోటిఫికేషన్ ప్రకారం.. నిషేధిత ఔషధాలలో 'అసెక్లోఫెనాక్ 50ఎంజీం పారాసెటమాల్ 125ఎంజీ టాబ్లెట్, మెఫెనామిక్ యాసిడ్ ం పారాసెటమాల్ ఇంజెక్షన్, సెట్రిజైన్ హెచ్‌సిఎల్ ం పారాసెటమాల్ం ఫినైల్‌ఫ్రైన్ హెచ్‌సీఎల్ం పారాసెటమాల్ వంటివి ఉన్నాయి.

## భారత సరిహద్దుల్లో బంగ్లాదేశ్ సుప్రీంకోర్టు మాజీ జడ్జి అరెస్ట్



ఢిల్లీ: బంగ్లాదేశ్ సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తిని భారతదేశ సరిహద్దుల్లో ఆ దేశ సైనికులు అదుపులోకి తీసుకున్నారు. సిల్హెట్ వద్ద దేశం విడిచి పారిపోవడానికి మాజీ జడ్జి షంషుద్దీన్ చౌధురి మాణిక్ ప్రయచారని అక్కడి మీడియా తెలిపింది. సిల్హెట్‌లోని కనైఘాట్ సరిహద్దు మీదుగా భారత్‌కు వెళ్లేందుకు ప్రయత్నించిన షంషుద్దీన్‌ను అదుపులోకి తీసుకున్నట్లు సైనిక ఉన్నతాధికారులు వెల్లడించారు. కాగా అవామీ లీగ్ నాయకుడు ఫిరోజ్‌ను అతని నివాసంలో అరెస్టు చేశారు. అవామీ లీగ్ పార్టీకి చెందిన నాయకుల ప్రాణాలకు ముప్పు ఉండడంతో వారు సైనిక స్థావరాల్లో ఆశ్రయం పొందుతున్నట్లుగా అధికారులు పేర్కొన్నారు. న్యాయశాఖ మాజీ మంత్రి అనిసుల్ హుక్, మాజీ ప్రధాని సలహాదారు సల్మాన్ ఎఫ్ రహ్మా ఢాకా నుంచి పారిపోవడానికి ప్రయత్నించడంతో సైనికులు వారిని అరెస్టు చేశారు. జర్నలిస్టు దంపతులు ఫర్జానా రూపా, షకీల్ అహ్మద్‌లను కూడా అరెస్టు చేశారు.ఆమె భర్త ప్రస్తుతం భారత్‌లో ఆశ్రయం పొందుతున్న బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనాను చట్టబద్ధంగా తమ దేశానికి అప్పగించాలంటూ గత కొన్ని రోజులుగా బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ (బీఎన్‌పీ) భారత ప్రభుత్వాన్ని డిమాండు చేస్తోంది. హసీనాపై హత్య అభియోగాలు సహా పలు కేసులు నమోదయ్యాయి. ఈ విషయంలో విచారణ జరిపేందుకు ఆమెను తమకు అప్పగించాలని తాజాగా బీఎన్‌పీ సెక్రెటరీ జనరల్ మీర్జా ఫఖ్రుల్ ఇస్లామ్ ఆలంగీర్ డిమాండ్ చేశారు.

## మోదీ ఉక్రెయిన్ పర్యటనపై అమెరికా స్పందన ఇదే



వాషింగ్టన్: యుద్ధంతో అల్లాడుతున్న ఉక్రెయిన్‌లో భారత ప్రధాని నరేంద్ర మోదీ పర్యటనపై అమెరికా స్పందించింది. ఉక్రెయిన్‌లో మోదీ పర్యటన యుద్ధం ముగింపునకు జరుగుతున్న ప్రయత్నాలకు కృషి జరిగితే సహాయకరంగా ఉంటుందని తెలిపింది. ఈ శాంతి కోసం ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెస్కీచేస్తున్న ప్రయత్నాలకు అనుగుణంగా ఫలితం రావాలని ఆకాంక్షిస్తున్నట్లు పేర్కొంది. ప్రధాని ఉక్రెయిన్ పర్యటనను అమెరికా ముఖ్యమైన పర్యటనగా పేర్కొంది. ప్రపంచ దేశాలు మోదీ పర్యటనపై ఆసక్తి కనబరుస్తున్నాయని తెలిపింది. ఈ పర్యటన ద్వారా రష్యా, ఉక్రెయిన్ సంఘర్షణకు ముగింపు పలికినట్లయితే.. అది బాగా ఉపయోకరంగా ఉంటుందని భావిస్తున్నామని తెలిపింది. ఇక శుక్రవారం ఉదయం ఉక్రెయిన్ రాజధాని కీవ్ చేరుకున్న మోదీ ఉక్రెయిన్ అధ్యక్షుడు వొలొదిమిర్ జెలెన్‌స్కీతో భేటీ అయ్యారు. ఉక్రెయిన్‌లో శాంతి పునఃస్థాపన కోసం జరిగే ప్రతీ ప్రయత్నంలో క్రియాశీలక పాత్ర పోషించేందుకు భారత్ సిద్ధంగా ఉందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఉద్ఘాటించారు. ఇక సమయం వృథా చేయకుండా కూర్చొని మాట్లాడుకోవాలని.. యుద్ధానికి ముగింపు పలకాలని రష్యా, ఉక్రెయిన్‌లకు పిలుపునిచ్చారు. రష్యా-ఉక్రెయిన్ యుద్ధం విషయంలో భారత్ తటస్థంగా కాకుండా, శాంతివైపు ఉందని మోదీ చెప్పారు. వాణిజ్యం, రక్షణ, ఆరోగ్యసేవలు, ఔషధాలు, వ్యవసాయం, విద్య వంటి రంగాల గురించి అడిగి తెలుసుకున్నారు.

# మృత్యు కుహారాలు రక్షణ లేని జీవితాలు

### ఫార్మా పరిశ్రమలో వరుస ప్రమాదాలు

### భద్రత ప్రమాణాలు పాటించని సంస్థలు

### చూసీచూడనట్టుగా అధికారులు



అనకాపల్లి: ఫార్మా పరిశ్రమలు మృత్యు కుహరాలుగా మారుతున్నాయి. 'పరవాడ-అచ్యుతాపురం' స్పెషల్ ఎకనామిక్ జోన్ (సెజ్)లో తరచుగా జరుగుతున్న ప్రమాదాలు భయోత్పాతాన్ని సృష్టిస్తున్నాయి. భద్రతా ప్రమాణాలు పాటించని సంస్థల వల్ల కార్మికుల భద్రత ప్రశ్నార్థకంగా మారింది. ఈ సెజ్ పరిధిలో జూన్, జూలై, ఆగస్టులో జరిగిన 7 వరుస అగ్ని ప్రమాదాలు ఆందోళన కలిగిస్తున్నాయి. ఎంఎన్‌సీ స్థాయి పరిశ్రమల్లోనూ ప్రమాదాలు జరగడంతో పారిశ్రామిక భద్రతలో డొల్లతనం తరచూ బయటపడుతోంది. సాహితీ ఫార్మాలో అగ్ని ప్రమాదం నుంచి మూడు రోజుల కిందట ఎసైన్షియా ఫార్మా కంపెనీలో, ఈ రోజు జేఎన్ ఫార్మాసిటీలోని సినర్జిన్ సంస్థలో జరిగిన ప్రమాదం వరకు అన్నీ కార్మికులకు పీడకలగా మారాయి. పరిశ్రమల్లో నిర్వహణ లోపాలు ప్రమాదాలకు కారణమవుతున్నాయి. యాజమాన్యాలు భద్రతా ప్రమాణాలు పాటించకపోవడంతో తరుచూ ప్రమాదాలు సంభవిస్తున్నాయి. ఏదో ఘోరం జరిగినప్పుడు తప్ప.. అధికార యంత్రాంగం పరిశ్రమలపై దృష్టి పెట్టిన సందర్భాలు ఉండడం లేదు. గత ప్రభుత్వ హయాంలో రూపొందించిన భద్రతా ప్రమాణాలను ఎన్నికల ప్రక్రియ ప్రారంభం నుంచి పట్టించుకున్న దా ఖలాలు లేవన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. కూట మి ప్రభుత్వం ఏర్పాటైన తరువాత ఇప్పటి వరకు పరిశ్రమల భద్రతపై ఒక్కసారి కూడా సమీక్షించలేదు.

ఫార్మా పరిశ్రమల్లో విధులకు వెళ్లిన కార్మికులు క్షేమంగా ఇళ్లకు చేరడం కష్టంగా మారింది. రసాయన పరిశ్రమల్లో కనీస రక్షణ చర్యలు కూడా లేకపోవడం, శిక్షణ పొందిన ఫైర్ సిబ్బందిని నియమించకపోవడంతో అధిక ప్రమాదాలకు కారణమని చెప్పొచ్చు.
ఇక్కడ నిపుణులైన కార్మికులను నియమించాల్సి ఉండగా కనీస అవగాహన లేని టెంపరరీ, కాంట్రాక్ట్ కార్మికుల చేత పనులు చేయిస్తున్నారు. వారు రియాక్టర్ల ఒత్తిడిని సరైన సమయంలో గుర్తించకపోవడం, కెమికల్ రియాక్షన్‌ను నివారించడంలో విఫలం కావడంతో పేలుళ్లు జరుగుతున్నాయి. చాలా పరిశ్రమల్లో ప్రమాదాలు జరిగిన వెంటనే చికిత్స కోసం తరలించేందుకు సరైన అంబులెన్స్ లాంటి వాహన సౌకర్యాలు కూడా లేవు. పరిశ్రమల్లో వైద్య సిబ్బంది లేకపోవడంతో ప్రమాదం జరిగి అక్కడ నుంచి నగరానికి చేరేలోపు కార్మికులు మృత్యువాత పడుతున్నారు.




సెజ్‌లోనే ప్రమాదాలు ఎందుకంటే..?

ఉమ్మడి విశాఖలో అనేక ప్రాంతాల్లో పరిశ్రమలు ఉన్నప్పటికీ.. ప్రత్యేక ఆర్థిక మండలి జోన్లలో అత్యధిక ప్రమాదాలు జరుగుతున్నాయి. విశాఖ, అనకాపల్లి జిల్లా ల్లో సెజ్, నాన్ సెజ్ పరిధిలో 19 అత్యంత ప్రమాదకర పరిశ్రమలు ఉండగా..192 ప్రమాదకరమైన పరిశ్రమలు, 56 రెడ్ కేటగిరీ పరిశ్రమలు, 82 ఔషధ పరిశ్రమలున్నాయి. ఈ కంపెనీల్లో దాదాపుగా 30 వేల మంది ఉద్యోగులు పనిచేస్తున్నారు. కొన్ని పరిశ్రమల యా జమాన్యాలు సరైన మానవవనరుల నియామకంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయన్న ఆరోపణలు విని పిస్తున్నాయి. అనేక ప్రమాదాలు మానవ తప్పిదాల కారణంగానే సంభవించినట్లు అధికారుల నివేదికల ద్వారా వెల్లడైంది. వీటిని అరికట్టే విషయంపై అటు యాజమాన్యాలు గానీ, అధికార యంత్రాంగం గానీ ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం గమనార్హం.

పట్టించుకోని యంత్రాంగం

పరిశ్రమల్లో రక్షణ చర్యలు చేపట్టడంలో సంబంధిత అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు ఉన్నాయి. పరిశ్రమల్లో సేఫ్టీ అంశాలు, నిత్యం పరికరాల తనిఖీలు వట్టి మాటగానే మిగిలాయి. కేవలం ప్రమాదాలు జరిగినప్పుడు మాత్రమే హడావుడి చేసే అధికారులు, నాయకులు అనంతరం ఇటువైపు చూడడం లేదు. తరుచూ ప్రమాదాలు జరుగుతున్నా నివారణ చర్యలు చేపట్టడంలో విఫలమయ్యారు. ఇటీవల పరిశ్రమలలో భద్రత, ప్రమాదాల నివారణ, రక్షణ అంశాలను జిల్లాకు చెందిన అధికారుల బృందాలు పరిశీలించి, పై అధికారులకు నివేదికలు ఇచ్చినా.. వరుసగా ప్రమాదాలు జరగడంతో పారిశ్రామిక రంగ భద్రతలో డొల్లతనమే కన్పిస్తోంది.

గుడివాడ అప్పలరామ్మూర్తిని పలకరిస్తున్నలో %మొ

మాజీ సీఎం జగన్‌మోహన్ రెడ్డి

అక్కిరెడ్డిపాలెం: మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డి శుక్రవారం 68వ వార్డు మిందిలోని మాజీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ నివాసానికి విచ్చేశారు. అనకాపల్లి నుంచి తిరుగు ప్రయాణంలో వచ్చిన ఆయన గుడివాడ కుటుంబ సభ్యులను ఆత్మీయంగా పలకరించారు. వైఎస్సార్ సీపీ సీఈసీ మెంబర్ గుడివాడ అప్పలరామ్మూర్తితో ముచ్చటించారు. అమర్‌నా?థ్ కుమార్తెలు జగన్‌మోహన్‌రెడ్డితో ఆప్యాయంగా మాట్లాడారు.

# ఇస్రో బంగారు బాతు!

### ప్రతి రూపాయికీ 2.54 రెట్లు రాబడి

### అంతరిక్ష రంగంలో భారత్ ఘన విజయం

### ఫ్రాన్స్‌కు చెందిన 'నోవాస్పేస్' నివేదికలో వెల్లడి

న్యూఢిల్లీ, : ఇస్రో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానానికి కేరాఫ్ అడ్రస్. ఇతర దేశాల కంటే తక్కువ ఖర్చులోనే రాకెట్ ప్రయోగాలు చేపడుతూ తన ప్రత్యేకతను చాటుకుంటోంది. అదే సమయంలో భారీ లాభాలను కూడా ఆర్జిస్తోంది. ఇస్రోపై పెట్టుబడిగా వెచ్చించిన ప్రతి రూపాయికీ 2.54 రెట్లు రాబడిగా వస్తోందని తాజా నివేదికలో వెల్లడైంది. ఫ్రాన్స్‌కు చెందిన నోవాస్పేస్ అనే సంస్థ 'సోషియో-ఎకనామిక్ ఇంపాక్ట్ అనాలసిస్ ఆఫ్ ఇండియన్ స్పేస్ ప్రోగ్రామ్' పేరిట ఈ నివేదికను రూపొందించింది. గ్లోబల్ టెండరింగ్ ప్రక్రియలో భాగంగా ఇస్రో ఈ నివేదికను రూపొందించే బాధ్యతను నోవాస్పేసకు అప్పగించింది. ఇస్రో ఈ తరహా అధ్యయనం చేపట్టడం ఇదే తొలిసారి. జాతీయ అంతరిక్ష దినోత్సవం సందర్భంగా ఈ నివేదికను శుక్రవారం విడుదల చేశారు. దీని ప్రకారం.. ఇస్రో సుమారు రూ.5లక్షల కోట్ల ఆర్థిక ప్రయోజనాలు, 47 లక్షల ఉద్యోగాలను సృష్టించింది. దీంతోపాటు రూ.2లక్షల కోట్ల విలువైన పన్ను ఆదాయాన్ని తీసుకొచ్చింది. 2014-2023 మధ్యకాలంలో భారత అంతరిక్ష రంగం జోడించిన స్థూల విలువ రూ.5లక్షల కోట్లు కాగా, వచ్చే పదేళ్లలో ఇది రూ.7.5లక్షల కోట్ల నుంచి రూ.11 లక్షల కోట్ల వరకూ పెరగొచ్చని తాజా నివేదిక అంచనా వేసింది. కాగా, అంతరిక్ష రంగంలో భారత్ ఘన విజయం సాధించిందని నోవాస్పేసకు చెందిన నిపుణుడు స్టీవ్ బొోషింగర్ అన్నారు. గత 55 ఏళ్లలో ఇస్రోపై భారత ప్రభుత్వం చేసిన ఖర్చు అమెరికాకు చెందిన నాసా ఏడాది బడ్జెట్ కంటే చాలా తక్కువేనని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం ఇస్రో వార్షిక బడ్జెట్ రూ.13 వేల కోట్లని, నాసా వార్షిక బడ్జెట్ దీనికంటే 15.5 రెట్లు అధికమని పేర్కొన్నారు. కాగా, జాతీయ అంతరిక్ష దినోత్సవం సందర్భంగా చంద్రయాన్-3 మిషన్ నుంచి సేకరించిన సైంటిఫిక్ డేటాను ఇస్రో శుక్రవారం విడుదల చేసింది. దీన్ని ప్రదాన్ పోర్టల్‌లో అందుబాటులో ఉంచుతామని ఇస్రో చైర్మన్ సోమనాథ్ పేర్కొన్నారు. మరోవైపు, అణ్వాయుధ సామర్థ్యం కలిగిన స్వల్ప శ్రేణి బాలిస్టిక్ క్షిపణి పృథ్వీ-2 కచ్చితత్వంలో మరోసారి సత్తా చాటింది. డీఆర్‌డీవో అభివృద్ధి చేసిన ఈ మిస్సైల్‌కు రాత్రి సమయంలో నిర్వహించిన పరీక్ష విజయవంతమైంది. ఒడిసా తీరంలోని చాందీపూర్‌లో ఉన్న ఇంటిగ్రేటెడ్ టెస్ట్ రేంజ్ నుంచి గురువారం రాత్రి 7:46 గంటలకు డీఆర్‌డీవో సీనియర్ అధికారుల ఆధ్వరంలో దీన్ని పరీక్షించారు.




ఘనంగా జాతీయ అంతరిక్ష దినోత్సవం

చంద్రయాన్-3 సాధించిన ఘన విజయానికి ఏడాది పూర్తైన సందర్భంగా చేపట్టిన జాతీయ అంతరిక్ష దినోత్సవం వేడుకలను భారత్ ఘనంగా నిర్వహించింది. దీన్ని పురస్కరించుకుని ఇస్రో ఢిల్లీలో శుక్రవారం ఒక కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ సందర్భంగా దేశ ప్రజలందరికీ ప్రధాని నరేంద్ర మోదీ శుభాకాంక్షలు తెలిపారు. ఎక్స్‌లో ఓ వీడియోను పోస్టు చేసిన ఆయన.. చంద్రయాన్-3 విజయంతో ఇస్రో దేశం గర్వించేలా చేసిందని ప్రశంసించారు.

# సంస్కారం కావాలంటే మేము నేర్పిస్తాం... కేటీఆర్‌పై కాంగ్రెస్ నేత ఫైర్

హైదరాబాద్, : మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కుటుంబంపై కాంగ్రెస్ మహిళా ఫైనాన్స్ చైర్మన్ శోభారాణి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. శనివారం గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడుతూ... తెలంగాణలో సంస్కారం లేని కుటుంబం కేసీఆర్ కుటుంబమని దుయ్యబట్టారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంస్కార హీనుడంటూ వ్యాఖ్యలు చేశారు. సంస్కారం కావాలంటే గాంధీ భవన్ కొస్తే తాము నేర్పిస్తామన్నారు. పదేండ్లలో ధనిక రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా చేసిన ఘనత కేసీఆర్‌దే అని అన్నారు. మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణం కల్పిస్తే ఓర్చు కోలేక పోతున్నారని.. అందుకే మహిళల పట్ల అసభ్యంగా మాట్లాడారని.. దాని పర్యవసానమే ఈరోజు మహిళా కమిషన్ ముందు కేటీఆర్ హాజరయ్యారన్నారు. మహిళలకు గౌవరవం దక్కాలంటే అది కాంగ్రెస్‌లోనే దక్కుతుందని తెలిపారు. మహిళలకు అత్యధిక ప్రాధాన్యతను ఇచ్చే పార్టీ కాంగ్రెస్ అని అన్నారు. ప్రధాని అయ్యే అవకాశం ఉన్న వదులుకున్న గొప్ప నాయకుడు రాహుల్ గాంధీ అని శోభారాణి పేర్కొన్నారు.



మహిళ కమిషన్ ఎదుట కేటీఆర్

కాగా.. మహిళలపై తాను చేసిన వ్యాఖ్యలకు వివరణ ఇచ్చేందుకు ఈరోజు మహిళ కమిషన్ ముందు కేటీఆర్ హాజరయ్యారు. వివరణ ఇచ్చేందుకని ఆయన వస్తే.. మహిళా కమిషన్ సభ్యులు పోటీలు పడి మరీ రాఖీలు కట్టడం ఒకింత ఆశ్చర్యంగా అనిపించింది. విచారణకు పిలిచి కేటీఆర్‌కు రాఖీ కట్టి సోదర అనుబంధాన్ని మహిళా కమిషన్ సభ్యులు చాటుకున్నారు. అనంతరం ఉచిత బస్సు ప్రయాణ విషయంలో మహిళలపై తాను చేసిన కామెంట్స్ యథాలాపంగా చేసినవేనని కేటీఆర్ వివరణ ఇచ్చారు. మహిళలంటే తనకు ఎంతో గౌరవం ఉందని చెప్పారు. రాష్ట్రంలో మహిళలపై ఇటీవల జరిగిన దాడులపై చర్యలు తీసుకోవాలని కేటీఆర్ కోరారు. ఈ నెల 15వ తేదీన తెలంగాణ భవన్‌లో స్టేషన్ ఘన్‌పూర్ కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న కేటీఆర్.. కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు. ఈ సందర్భంలో మంత్రి సీతక్క ఆర్టీసీ ఉచిత ప్రయాణంపై కొంతమంది చేసిన వ్యాఖ్యలకు కేటీఆర్ కౌంటర్ ఇచ్చారు. బస్సుల్లో మహిళలు బ్రేక్ డాన్స్, రికార్డింగ్ డాన్సులు చేసినా తాము ఏమంటామని అంటూ వ్యంగ్యంగా కేటీఆర్ మాట్లాడారు. ఈ వ్యాఖ్యలపై పెద్ద ఎత్తున రచ్చ జరిగింది. మహిళలు తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. కేటీఆర్ వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తూ దిష్టిబొమ్మలను దగ్ధం చేశారు. మహిళల గురించి వివాదాస్పద కామెంట్స్ చేశారని మహిళా కమిషన్ సుమోటోగా స్వీకరించి నోటీస్ ఇచ్చింది. ఈ క్రమంలోనే ఇవాళ కేటీఆర్ మహిళ కమిషన్ ఎదుట హాజరై వివరణ ఇచ్చారు. అయితే ఈ వ్యాఖ్యలపై ఇప్పటికే ఆయన క్షమాపణ చెప్పారు. యథాలాపంగా అన్నవే తప్పా మహిళలను అవమానించే ఉద్దేశం తనకు లేదని కేటీఆర్ స్పష్టం చేశారు.

PRINTED, PUBLISHED & OWNED BY CHERUKU UPENDAR, PRINTED AT AKSHAYA PRINTERS, H.NO.7-83/2, HANUMAN NAGAR COLONY, KUNTLOOR (V), ABDULLAPURMET (M), HAYATH NAGAR-501 505, RANGAREDDY DIST/HYDERABAD CITY, TELANGANA. EDITOR: CHERUKU UPENDAR, PUBLICATIONS AT HAMSA PUBLICATIONS, H.NO.7-83/2, HANUMAN NAGAR COLONY, KUNTLOOR (V), ABDULLAPURMET (M), HAYATH NAGAR-501 505, RANGAREDDY DIST/HYDERABAD CITY, TELANGANA. EMAIL: PRABHATHASURYUDUEDITOR@GMAIL.COM, RNI: TELTEL12215